## 135వ అధ్యాయం

# ١٣٥ ـ بَابُ اسْتِحْبَابِ السَّلَامِ إِذَا دَخَلَ بَيْتَهُ

# మీ ఇంట్లోకి ప్రవేశించేటప్పుడు సలాం చేసి ప్రవేశించాలి

قال الله تعالى: ﴿فَإِذَا دَخَلْتُم بُيُوتًا فَسَلِّمُوا عَلَىٰ أَنفُسِكُمْ تَحِيَّةً مِّنْ عِندِ اللَّهِ مُبَارَكَةً طَيِّبَةً﴾ [النور: ٦١].

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"మీరు ఇళ్ళల్లోకి ప్రవేశించేటప్పుడు మీ వాళ్ళకు సలాం చేయండి. ఇది మేలు కొరకు చేయబడే ప్రార్థన. అల్లాహ్ తరపు నుండి నిర్ణయించబడింది. *(అన్ నూర్ : 61)*

٨٦١ ـ وعن أنسٍ رضيَ الله عنه قالَ: قالَ لي رسولُ اللهِ ﷺ: «يَا بُنَيَّ! إذا دَخَلْتَ على أهْلِكَ، فَسَلِّمْ، يَكُنْ بَرَكَةً عَلَيْكَ، وَعَلَى أَهْلِ بَيْتِكَ» رواه الترمذي وقال: حديث حسن صحيح.

861. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవ ప్రవక్త (సల్లం) నాకు హితబోధ చేస్తూ, "అబ్బాయీ! నువ్వు నీ ఇంట్లోకి ప్రవేశించేటప్పుడు సలాం చెయ్యి. దానివల్ల నీకూ, నీ ఇంటివారికి శుభం ప్రాప్తిస్తుంది" అని అన్నారు.

*(తిర్మిజీ - హసన్, సహీహ్)*

*(సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)*